# సమస్యల 'తోరణం'

- కూర్పు: సుధాకర్ అత్తిలి.

1. ఒక టెన్నిస్ పోటిలో పాల్గొనడానికి నూరు మంది హాజరుకాగా, వారిలో విజేతను నిర్ణయించడానికిగాను, పోటి నిర్వహిస్తున్న సంస్థ సభ్యులు - ప్రతి మ్యాచ్‌లో ఓడిన వారిని పోటినుండి తొలగించవలెనని తీర్మానించారు. ఈ విధముగా పోటిలో విజేతను నిర్ణయించడానికి కనీసం ఎన్ని మ్యాచ్‌లు నిర్వహించవలసి ఉంటుంది?
2. ఒక తోటమాలి 8 అడుగుల పొడవును కొలుచుటకై ప్రయత్నించుచుండెను. అతని వద్ద 5 అడుగుల పొడవైన కట్టె, 7 అడుగుల పొడవైన కట్టె మరియు ఒక తాడు ఉన్నచో, అతను 8 అడుగుల పొడవును ఎలా కొలుస్తాడు?
3. ఒక సంఖ్యను 2, 3, 4, 5, 6, 7 లతో భాగించగా వరుసగా 1, 2, 3, 4, 5, 0 లు శేషములుగా వచ్చిన, ఆ సంఖ్యను కనుగొనగలరా?
4. ఒక పెట్టెలో కొన్ని లడ్లు ఉన్నవి. మొదట రమేష్ ఆ విషయమును తెలుసుకొని, ఉన్నవానిలో సగము లడ్లు, ఒక సగము లడ్డు తీసుకొని వెళ్ళిపోయెను. తరువాత నరేష్ మిగిలినవాటిలో సగము లడ్లు, ఒక సగము లడ్డు తీసుకొనెను. తరువాత సురేష్ మిగిలినవాటిలో సగము లడ్లు, ఒక సగము లడ్డు తీసుకొనెను. చివరికి జగదీష్‌కి 2 లడ్లు మిగిలెను. అయినచో మొదట ఆ పెట్టెలోనున్న లడ్లు ఎన్ని?
5. ఒక కచ్చితమైన వర్గమూలము కల మూడు అంకెల సంఖ్యను తిరగేసి వ్రాసినా, దానికీ కచ్చితమైన వర్గమూలము ఉన్నది. ఆశ్చర్యమును కలిగించే విధముగా మొదటి సంఖ్య వర్గమూలమును తిరగేసి వ్రాస్తే రెండవ అంకె వర్గమూలము వస్తుంది. ఆ సంఖ్యలు ఏమిటి?

*సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ సెప్టెంబరు 15. మీ సమాధానములు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఈ-మెయిలు ద్వారా గాని ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు.*

**Mailing Address : Editor, Sanghamitra, 12450 Lyric Ct., Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org**

### *మీకు తెలుసా?*

రెండు సంఖ్యల లబ్దము, వాని క.సా.గు, గ.సా.భా ల లబ్దమునకు సమానము.

ఉదాహరణ: 36 మరియు 64 లు సంఖ్యలు తీసుకుందాం.

పై సంఖ్యల క.సా.గు (కనిష్ఠ సామాన్య గుణిజము) 576.

పై సంఖ్యల గ.సా.భా (గరిష్ఠ సామాన్య భాజకము) 4.

కావున పై సంఖ్యల లబ్దము = 36 x 64 = 2304.

క.సా.గు, గ.సా.భాల లబ్దము = 576 x 4 = 2304.